# శ్రీనవదుర్గా విజయం

## సనాతన గాథాలహరి-4



కవి-శిరోమణి
ఆచార్య రావికంటి వసునందన్

# అక్షర యజ్ఞం

**డా. బి. జయరాములు**
ప్రముఖ సాహితీవేత్త
ఓరియెంటల్ డీన్ (విశ్రాంత)
ఉస్మానియా విశ్వవిద్యాలయం

**పైసాలో పరమాత్మను చూడడం కాదు, పనిలో పరమాత్మను చూడడం** కవిశిరోమణి ఆచార్య రావికంటి వసునందన్ గారి నైజం. తన నిరంతర పద్య రచనా వ్యాసంగాన్ని ఒక పక్క సాగిస్తూనే **సనాతన గాథాలహరి** పేరిట ఆధ్యాత్మిక విజ్ఞానాన్ని సమాజానికందించే అక్షరయజ్ఞం ఆరంభించారు. ఇప్పటికే శ్రీ వేదవ్యాస విజయం, శ్రీ హనుమంత విజయం, శ్రీ వినాయక విజయం అనే మూడు గ్రంథాలు జిజ్ఞాసువుల చేతుల్లోకి వచ్చాయి. **శ్రీనవదుర్గా విజయం శ్రీమన్నారద విజయం** ప్రస్తుతం వెలుగు చూడబోతున్నాయి. మన ఆర్ష విజ్ఞానాన్ని మానవాళి కందించాలనే తపన ప్రతి గ్రంథంలోనూ దర్శనమిస్తుంది. అంతేకాదు చక్కటి సంభాషణ ధోరణిలో, నాటకీయ ఫక్కీలో, సరళ రమ్యమైన భాషలో, సరసమైన శైలిలో పాఠకుని హృదయాన్ని ఆకర్షిస్తూ ఆర్ద్రం చేస్తూ ఆనందింపచేసే రచనా విధానం ప్రతి గ్రంథంలోనూ ప్రతిఫలిస్తుంది.

హిందూ సంస్కృతిలో భగవత్తత్వాన్ని నిర్గుణమని, నిరాకారమని, (నిరంజనమని, నిరామయమని) ఒక వంక; సగుణమని, సాకారమని

మరోవంక చెబుతారు. చర్మ చక్షువులకు కనిపించేది సాకారమని, మనోవాక్కులకందకుండా అనుభూతికందే జ్ఞానరూపం నిరాకారమనీ చెబుతారు. మనకు సాకార రూపంలో అందే భగవత్తత్వం-త్రిమూర్తుల నుంచి అంటే బ్రహ్మ (సృష్టి), విష్ణు (స్థితి), మహేశ్వరుడు (లయ)ల నుంచి (పౌరాణిక జ్ఞానం) లభిస్తుంది. ఈ త్రిమూర్తులకు మూలమైనదే నిరాకార తత్త్వం అనీ, దాన్ని బ్రహ్మం అంటారనీ చెబుతారు. అయితే వైష్ణవులు విష్ణువే ఆ పరబ్రహ్మం అనీ, శైవులు శివుడే ఆ పరమేశ్వరుడనీ, శాక్తేయులు శక్తి స్వరూపిణి అయిన జగజ్జననే ఆ పరాదేవత అనీ చెబుతారు. పరమేశ్వరుడు మాయతో కూడినప్పుడు సృష్టిరూపొందుతుందనీ, ఆయన మాయారహితుడైనపుడు నిరాకారంగా ఉంటాడనీ విజ్ఞుల భావన. ఈ నిరాకార తత్త్వ నిరూపణలో సృష్టికి పరాశక్తి, జగజ్జననియే మూలమనీ, ఆ తల్లి నుంచే త్రిమూర్త్యాది దేవతలు వచ్చారనీ, సర్వదేవతా సమాహారమే 'అమ్మ' అనీ దేవీ భాగవతం లాంటి పురాణాలు చెబుతున్నాయి.

ఆచార్య వసునందన్‌గారు శరన్నవరాత్రులు నేపథ్యంగా గ్రహించి **అమ్మ** యొక్క అనంతరూపాలలో-ఏయే రూపాలతో తొమ్మిది రోజులు భారతీయులు ఆ తల్లిని సేవిస్తారో ఆయారూపాలలో ఆ తల్లి సాధించిన విజయాలను కథారూపంలో ప్రతి ఒక్కరూ చదువుకోవడానికి వీలుగా **శ్రీనవదుర్గా విజయం** పేరిట రచించిన ఈ గ్రంథం అందరూ చదివి ఆధ్యాత్మికానందాన్ని పొందడానికి తగ్గట్లుగా తీర్చిదిద్దారు. ఈ నవరాత్రులలో 'జగజ్జనని'ని సాకార రూపంలో ఆరాధించేటప్పుడు తొమ్మిది రూపాల నామాలు ఒకే రకంగా ఉండవు. ప్రాంతీయ ఆచారాలను బట్టి అవి వివిధాలుగా కనిపిస్తాయి. గాయత్రి, రాజరాజేశ్వరి లాంటి రూపాలు కొన్ని ప్రాంతాల్లో దర్శనమిస్తే మరికొన్ని చోట్ల కనిపించవు. ఈ గందరగోళాన్ని తొలగించడానికి వసునందన్‌గారు ఒక సరళమైన పద్ధతిని అనుసరించారు. **వారణాసి దేవాలయ కుడ్యం** మీద కనిపించే నవదుర్గల నామాలను పేర్కొని, వదిలేసి, దక్షిణ భారతంలో పూజలందుకొనే నవదుర్గా స్వరూపాలు,

శ్రీ మహాకాళి, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతి, యోగమాయ, రక్తదంతి, శాకంభరి, దుర్గ, మాతంగి, భ్రామరి–అనే నవదుర్గల సనాతన గాథలను రసరమ్యంగా తమ కథన శక్తినంతా ఉపయోగించి "శ్రీనవదుర్గా విజయం"గా రూపొందించారు. దేశకాల పరిస్థితుల ననుసరించి విభిన్నంగా నవదుర్గలను భావించడమూ ఉన్నది అని, పై వారణాసి ఉదాహరణ ఇచ్చారు. తెలంగాణ, ఆంధ్ర ప్రాంతాల్లో కూడా ఆరాధ్య దేవతల నామరూపాల్లో భేదాలు కనిపిస్తాయి. ఆ వివక్ష జోలికెళ్ళకుండా చక్కటి, స్పష్టమైన దృక్పథంతో ఈ గ్రంథం రచించడం అభినందనీయం.

మణిద్వీపంలోని అమ్మవారిని దేవతలు, ఋషులు ప్రార్థించడంతో గ్రంథం ప్రారంభం చేయడం, నవదుర్గా వైభవాన్ని లోకాలన్నిటా ప్రచారం చేయమని నారదుని ఆ జగజ్జనని ఆదేశించడం, ఆయన భూలోకంలో ఉజ్జయినీ నగర పాలకుడైన విక్రమార్కుని దగ్గరకు రావడం, ఆ రాజుకు నారదుడు నవదుర్గావ్రత దీక్షనుపదేశించడం–అంతా సంప్రదాయబద్ధంగా, సహేతుకంగా రచన సాగించారనడానికి నిదర్శనం. మహాకాళి వెలసిన మహానగరం ఉజ్జయిని! అందుకేనేమో రచయిత ఔచిత్యవంతంగా శ్రీ మహాకాళి వృత్తాంతంతో నవదుర్గా విజయం ప్రారంభించారు. తర్వాత నేపథ్యంలో ఇచ్చిన క్రమంలోనే కమనీయ కథనం సాగించారు. ప్రతి వృత్తాంతం మనోహరమైన మాటలతో (డైలాగ్స్), ఉత్కంఠ భరిత కథనంతో, భావుకత ఉట్టిపడే పాత్ర చిత్రణతో సాగింది. ఏ వృత్తాంత భాగం ఉదాహరణగా ఇచ్చినా తక్కినవి ఇవ్వలేదే అనిపిస్తుంది. పాఠకులు చదివి తనివితీరా ఆనందించాలి, తరించాలి. అందుకే ఉదాహరణలివ్వడం లేదు. 'భ్రామరి' వృత్తాంతంతో గ్రంథం ముగిసింది. దాంతో అకస్మాత్తుగా గ్రంథాన్ని ఆపేయకుండా చేయి తిరిగిన రచయిత కావడం వల్ల రావికంటి వారు, చివర ఉపసంహార వాక్యాలు చేర్చారు. ప్రారంభం, ముగింపులు రచయిత యొక్క అవగాహనా గంభీరతను వ్యక్తపరుస్తున్నాయి. పాఠకుల సౌలభ్యం కోసం బీజాక్షరాలు, శాక్తేయ మంత్రాల జోలికెళ్ళకుండా పాఠశాల

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Sri+Navadurga+Vijayam**

* * *